JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 20-01-2026
Medchal - Malkajgiri । Tuesday 20-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 234
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 234 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



## తెలంగాణ చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్ష

- కేంద్ర మంత్రికి కేటీఆర్ లేఖ



జయభేరి, సిరిసిల్ల, జనవరి 19 :

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం, వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు.సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు, అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు.

**కేంద్రం వివక్ష.. మంత్రులు ఉత్సవ విగ్రహాలు**

అరుణ్ జైట్లీ, స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. సీపీసీడీఎస్( CPCDS ) నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని

...మిగతాది 2 లో



## మేడారంలో పైలాన్ ఆవిష్కరించి..
# గద్దెలను పునః ప్రారంభించిన సీఎం

- రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు
- జంపన్న వాగులో భక్తుల స్నానాలకు వీలుగా పారిశుధ్య పనులు
- తన కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలను దర్శించుకుని, నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు

జయభేరి, వరంగల్, జనవరి 19 :

ములుగు జిల్లాలోని మేడారంలో నూతనంగా పునర్నిర్మించిన సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని, పలు అభివృద్ధి పనులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. రూ. 251 కోట్లతో మేడారంలో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టగా.. చివరి దశకు పనులు చేరుకున్నాయి. మేడారం మహాజాతర (జనవరి 28, 31) ముంగిట, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున 6.30 గంటల సమయంలో సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పైలాన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలను దర్శించుకుని, గద్దెలపై నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాధారణంగా ఎవరైనా ముఖ్యమంత్రిగానీ, నేతలు, భక్తులు ఎవరైనా మేడారంను దర్శించుకున్న సమయంలో నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి

...మిగతాది 2 లో

# దావోస్ పర్యటనలో చంద్రబాబు

- ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్
- రాష్ట్రాన్ని టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు
- జ్యూరిచ్‌లో అడుగుపెట్టిన వెంటనే ముఖ్యమంత్రి పలువురు ప్రపంచ స్థాయి నేతలతో భేటీ



జయభేరి, విజయవాడ, జనవరి 19 :

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఢిల్లీ నుండి అర్ధరాత్రి 1.45 గంటలకు బయలుదేరిన సీఎం బృందం, సోమవారం ఉదయం భారత కాలమానం ప్రకారం 11 గంటలకు జ్యూరిచ్‌కు చేరుకోనుంది. జ్యూరిచ్ చేరుకున్న తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి మర్యాదపూర్వక భేటీ ఉంటుంది. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక చైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లతో సమావేశమై పెట్టుబడులపై చర్చించనున్నారు. సాయంత్రం 4 గంటలకు భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లో నిర్వహించే తెలుగు డయాస్పోరా (ప్రవాస తెలుగువారి) సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న తెలుగువారిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సమావేశం అనంతరం జ్యూరిచ్ నుండి రోడ్డు మార్గం ద్వారా దావోస్‌కు బయలుదేరుతారు.

...మిగతాది 2 లో

## ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ భూకంపం



జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 19 :

ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం ఉదయం లడఖ్‌లోని లేహ్ ప్రాంతంలో 5.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ భూకంప శాస్త్ర కేంద్రం ప్రకారం, జనవరి 19న ఉదయం 11:51:14 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. భూకంప కేంద్రం భూమికి 171 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. NCS ప్రకారం భూకంప కేంద్రం అక్షాంశం 36.71 డిగ్రీల ఉత్తర రేఖాంశం, 74.32 డిగ్రీల తూర్పున ఉంది. భూకంపం సంభవించిన ప్రాంతం లేహ్, లడఖ్ పరిధిలోకి వస్తుందిభూకంపం తర్వాత ప్రస్తుతం ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారలు తెలిపారు. స్థానిక అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. లడఖ్‌లో సంభవించిన ఈ భూకంపం దక్షిణ, ఆగ్నేయ ఆసియాలోని

...మిగతాది 2 లో



## పట్టాలెక్కిన వందే భారత్ స్లీపర్ ట్రైన్

జయభేరి, న్యూఢిల్లీ:

భారత్ లో తొలి వందే భారత్ స్లీపర్ ఎక్స్ ప్రెస్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. హౌరాకామాఖ్య మార్గంలో దీన్ని ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. గంటకు 180 కి.మీ. వేగంతో ప్రయాణించే ఈ రైలు హౌరాలో శనివారం సాయంత్రం 6:20కు బయలుదేరి ఆదివారం ఉదయం 08:20కు కామాఖ్య కు చేరుకుంటుంది. మొత్తం 823 మంది ప్రయాణించవచ్చు. రైలులో మొత్తం 16 ఏసీ కోచ్‌లు ఉన్నాయి. వీటిలో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, మరొక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఇప్పటికే ఈ ప్రీమియం రైలుకు సంబంధించిన ఫీచర్లు, ఇతర వివరాలను, ఫొటోలను రైల్వే శాఖ షేర్ చేసింది.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక



జయభేరి, న్యూఢిల్లీ:

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను ప్రతిపాదిస్తూ 37 సెట్ల నామినేషన్‌లు దాఖలయ్యాయి. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితిన్ నబీన్ పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీతో పాటు అమిత్‌షా , రాజ్‌నాథ్‌లు సంతకాలు చేశారు. రేపు ఉదయం 11 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు నితిన్ నబీన్. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరవుతారు. బీహార్ అసెంబ్లీకి 5 సార్లు ఎమ్మెల్యేగా నితిన్ నబీన్ ఎన్నికయ్యారు. బీజేపీ చరిత్రలో 45 ఏళ్ల వయస్సులో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై.. నితిన్ నబీన్ రికార్డ్ సృష్టించబోతున్నారు. 2020 జనవరి 20 నుంచి జేపీ నడ్డా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం రెండేళ్లు మాత్రమే. కానీ.. ఆరేళ్లుగా నడ్డా ఆ పదవిలో కొనసాగుతున్నారు. గడువు ముగిసే సమయంలో.. రెండుసార్లు నడ్డా పదవీకాలం పొడిగిస్తూ వచ్చారు. తాజాగా మరోసారి నడ్డా పదవీకాలం ముగుస్తుండటంతో.. ఆయన స్థానంలో నితిన్ నబీన్‌ను అపాయింట్ చేయబోతున్నారు.

# పురపోరుకు సర్వం సిద్ధం

- 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి సిద్ధం
- ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల
- నోటిఫికేషన్ విడుదలైన తర్వాత 15 రోజుల్లో పోలింగ్ జరగనుంది



జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రంలో పురపోరుకు సర్వం సిద్ధమైంది. 7 నగర పాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి ఈసీ సమాయత్తం అవుతోంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలకు సిద్ధమైన ఈసీ, ఈ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించే యోచనలో ఉంది. మున్సిపల్ ఎన్నికలకు మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో మున్సిపల్ పోరుకు

...మిగతాది 2 లో

# కవితకు సపోర్ట్ గా పీకే

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు



జయభేరి, హైదరాబాద్, జనవరి 19 :

బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా

...మిగతాది 2 లో




జయభేరి, హైదరాబాద్, జనవరి 19 :

మద్యం తాగి, వాహనాలు నడిపడం వల్ల ఎంతో మంది చనిపోతున్నారని ప్రభుత్వాలు మద్యం దుకాణాలను ఎందుకు మూసివేయడం లేదని నటి, సామాజిక కార్యకర్త రేణుదేశాయ్ ప్రశ్నించారు. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రెస్‌మీట్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు.. ఎన్జీవోల విషయంలో చేసిన వ్యాఖ్యలపై పునరాలోచించాలని కోరారు. కుక్కల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరుకూ పలు ప్రశ్నలు సంధించారు. ప్రెస్మీట్ లో రేణుదేశాయ్‌తో పాటు యాంకర్ రష్మిగౌతమ్ కూడా పాల్గొన్నారు వీధి కుక్కల సమస్యపై స్పందిస్తూ రేణు దేశాయ్ భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా ఒక కుక్క తప్పు చేస్తే లేదా ఒక అపశ్రుతి చోటుచేసుకుంటే, ఆ ప్రాంతంలోని వందలాది కుక్కలను చంపడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి కుక్క ప్రమాదకరమైనది కాదు. ఒక కుక్క చేసిన తప్పుకు జాతి మొత్తాన్ని శిక్షించడం ఎంతవరకు న్యాయం అని ఆమె ప్రశ్నించారు. మూగజీవాల పట్ల ద్వేషాన్ని పెంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారుచిన్న పిల్లలపై కుక్కలు దాడి చేస్తున్న సంఘటనలు తనను కూడా కలిచివేస్తున్నాయని చెబుతూనే, వాటిని చంపడానికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఆమె సూచించారు. ఎక్కడైనా కుక్కలు పిల్లలకు హాని చేస్తున్నాయని భావిస్తే, ఆ ప్రాంతాల వివరాలను తమకు తెలియజేయాలని కోరారు. అలాంటి కుక్కల బాధ్యత తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మా లాంటి యానిమల్ లవర్స్‌కు వాటిని అప్పగించండి, మేము వాటిని సంరక్షిస్తాము అని రేణు దేశాయ్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె సమాజంలోని ఇతర సమస్యలతో కుక్కల అంశాన్ని పోల్చారు. ప్రతిరోజూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, మరి ఆ కారణంతో ప్రభుత్వం మద్యం దుకాణాలను మూసివేస్తోందా? అని నిలదీశారు. మనుషులు చేసే తప్పులకు లేని కఠిన నియమాలు, కేవలం మూగజీవాల విషయంలోనే ఎందుకు అమలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## గద్దెలను పునః ప్రారంభించిన సీఎం

రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్ష్‌తో కలిసి తులాభారంలో పాల్గొన్నారు. రేవంత్ ఒక్కరే త్రాసులో కూర్చుని తన బరువు అంత బంగారాన్ని సమర్పించడానికి బదులుగా మనవడితో కలిసి తులాభారం వేయడం హాట్ టాపిక్ అవుతోంది. రాతి శిల్పకళ: సుమారు రూ. 101 కోట్లతో గద్దెల ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. 4 వేల టన్నుల గ్రానైట్ రాతిపై ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించేలా 7 వేల చిత్రాలను చెక్కించారు. కేవలం 100 రోజుల వ్యవధిలోనే ఈ పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడం ఒక రికార్డుగా నిలిచింది. మౌలిక వసతులు: జంపన్న వాగులో భక్తుల స్నానాలకు వీలుగా పారిశుధ్య పనులు, ఘాట్‌ల అభివృద్ధి, రవాణా సౌకర్యాలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. జంపన్న వాగులో శాశ్వతంగా నీరు ఉండేలా రామప్ప, లక్నవరం చెరువుల నుండి నీటిని మళ్లించే ఏర్పాట్లు చేశారు.జనవరి 18 (ఆదివారం) రాత్రి మేడారంలోని హరిత హోటల్‌లో సీఎం అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ జరిగింది. రాష్ట్ర చరిత్రలో సచివాలయం వెలుపల ఒక జిల్లాలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, మేడారం జాతరను కుంభమేళా తరహాలో నిర్వహించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## పురపోరుకు సర్వం సిద్ధం

రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన దస్త్రం ఇవాళ ఎన్నికల సంఘానికి చేరనుంది. అందుకు అనుగుణంగా ఈసీ సమావేశమై షెడ్యూల్ విడుదల చేస్తుంది. ఇప్పటికే మహబూబ్‌నగర్, కరీంనగర్, మంచిర్యాల, కొత్తగూడెం, రామగుండం, నల్గొండ, నిజామాబాద్ నగరపాలక సంస్థలతో పాటు 116 పురపాలికల్లో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధమయ్యాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా, వాటిపై గెజిట్లు జారీ అయ్యాయి. రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరపాలని ఈసీ భావిస్తోంది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత 15 రోజుల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ పూర్తైన తర్వాత రెండ్రోజులకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగి ఎన్నికలకు ఆటంకం కలిగితే మరుసటి రోజు రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత రోజు అధికారులు ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఎన్నికైన కార్పొరేటర్లతో మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు కౌన్సిలర్లతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు జరిపి ఫలితాలను ప్రకటిస్తారు. స్వతంత్ర అభ్యర్థిని స్థానికంగా పది మంది ఓటర్లు ప్రతిపాదించాలని తెలిపింది. ఒక అభ్యర్థి 4 కంటే ఎక్కువ నామినేషన్లు వేయకూడదని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే ఆయా వర్గాల వారు డిప్యూటీ తహసీల్దార్ హోదాకు తగ్గని అధికారి సమక్షంలో చేసిన డిక్లరేషన్‌ను విధిగా జత చేయాలని మార్గదర్శకాల్లో ఈసీ సూచించింది.

## కవితకు సపోర్ట్ గా పీకే

అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. తన సారథ్యంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు. గతంలో ఏపీలో వైఎస్ జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## దావోస్ పర్యటనలో చంద్రబాబు

దావోస్ చేరుకున్న తొలిరోజునే యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో కలిసి వివిధ దేశాల ప్రతినిధులతో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు ప్రతి ఏటా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ఈ సదస్సులో ప్రపంచ దేశాల నాయకులు, పారిశ్రామికవేత్తలు ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ సమస్యలపై చర్చిస్తారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సహా పలువురు ప్రముఖులు ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు ఆదివారం నాడు చేరుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, రాష్ట్రాన్ని టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. గతంలో టాటా గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాజెక్టుల ఏర్పాటుపై ఆసక్తి చూపింది. తాజా సమావేశంలో రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక యూనిట్ల స్థాపనపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

స్పిరిట్ ఆఫ్ డైలాగ్ అనే థీమ్

ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పర్యటనను క్షణం తీరిక లేకుండా షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నారు. సోమవారం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా స్పిరిట్ ఆఫ్ డైలాగ్ అనే థీమ్‌తో చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై ఏపీ వాయిస్ వినిపిస్తున్నారు. జ్యూరిచ్‌లో అడుగు పెట్టిన వెంటనే ముఖ్యమంత్రి పలువురు ప్రపంచ స్థాయి నేతలతో భేటీ అయ్యారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగాతో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమై ఆర్థికాభివృద్ధి, పరస్పర సహకారంపై చర్చించారు. అదేవిధంగా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను కలిసిన ఆయన, అస్సాం నుంచి దావోస్ సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిగా హిమంత చరిత్ర సృష్టించినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు మొత్తం 36 కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా 20 దేశాలకు చెందిన ప్రవాస ఆంధ్రులతో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన ప్రసంగించి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతారు. అనంతరం రోడ్డు మార్గంలో దావోస్ చేరుకున్న ఆయన, అక్కడ ఏర్పాటు చేసిన ఏపీ లాంజ్ వేదికగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం ఛైర్మన్ అరవింద్ కృష్ణ వంటి దిగ్గజాలతో వన్‌టువన్ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ప్రతిపాదిత క్వాంటం వ్యాలీ , గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు వివరిస్తారు. ముఖ్యంగా బ్లూమ్‌బెర్గ్ నిర్వహించే ఏఐ మూమెంట్ సెషన్‌లో ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులతో కూడిన బృందం ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా మార్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది.

# హిందూ పండుగలూ కలుషితం!



మేడ్చల్ జిల్లాలోని నాగారంలో ఉన్న జ్యోతి డీ అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను పరిశీలిస్తే.. ఇక్కడ చుట్టూ జనావాసాలు, మధ్యలో ఓ బూత్ బంగ్లాలాంటి భవనం.. చుట్టూ వ్యాకటర్స్.. ఈ భవనంలో ఏం జరుగుతుందో.. ఎవరికీ తెలిసే అవకాశం లేదు. కానీ ఇక్కడ సుమారు 40 మందికి పైగా మద్యానికి బానిసలైన వారికి చికిత్స జరుగుతోంది. చికిత్స అనేకంటే.. అక్రమ నిర్బంధం అని చెప్పాలి. మద్యానికి బానిసైన వ్యక్తిని అమాంతం నిర్బంధించి తీసుకువెళ్లడం ఇల్లీగల్ డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో ఒక పార్టు మాత్రమే. దీని కోసం ఆవారా.. గూండా గ్యాంగ్ లను ఉపయోగిస్తారు. చికిత్సలు అందించాలంటే వైద్య నిపుణులు, సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులను నియమించాలి. ఒకరిద్దర్ని పెట్టుకొని మిగితా వారిని అర్హతలే లేకున్నా నడిపిస్తున్నారు. బాధితుల నుంచి ఒక్కో సెషన్ రూ. 3 వేల నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేస్తున్నారు. మద్యానికి బానిసైన వినాయక్ నగర్ కు చెందిన కృష్ణ (52)ను రెండు నెలల జ్యోతి డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స కోసం చేర్పిస్తే.. అందులో వంట మనిషి కయ్యూం ఆదివారం కృష్ణ పై విచక్షణారహితంగా దాడి చేసి చంపేయడం కలకలం రేపింది.

తెలుగు నేలపై ఆధ్యాత్మికత పేరుతో ఒక వింతైన ధోరణి కొనసాగుతోంది. దశాబ్దాలుగా సాగుతున్న మత మార్పిళ్లు ఇప్పుడు సరికొత్త వేషధారణను అద్దుకున్నాయి. ఒకప్పుడు నిశ్శబ్దంగా సాగే ఈ ప్రక్రియ, ఇప్పుడు అచ్చంగా హిందూ ధర్మంలోని ఆచారాలను కాపీ చేస్తూ సాగుతుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అటు క్రైస్తవం తన మూలాలను వదులుకుంటోందా, లేక ఇటు హిందూ సంప్రదాయాలను తనలో కలిపేసుకుని భ్రమకు గురి చేస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మత ప్రచారం కోసం హిందూ ధర్మ మూలాలను వాడుకోవడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.సాధారణంగా ఏ మతానికైనా కొన్ని ప్రత్యేక గుర్తులు, ఆచారాలు ఉంటాయి. కానీ ప్రస్తుతం క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో అభిషేకాలు చేయడం, కుంకుమలు దిద్దడం, వ్రతాలు నిర్వహించడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అంతటితో ఆగక, అయ్యప్ప స్వామి మాల లాగా ప్రత్యేక దీక్షలు పట్టడం, సంక్రాంతి పండుగ వేళ ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి హరిదాసుల వేషధారణతో వేడుకలు జరపడం వంటివి సాధారణమయ్యాయి. ఇది ఆయా మతాల సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికీ, ప్రజలను ఆకర్షించడానికి ఇదొక వ్యూహంగా మారుతుండటం ఆందోళనకరం. బలవంతపు మత మార్పిళ్లు ఒక ఎత్తు అయితే, ఇటువంటి సంకరణం ద్వారా సామాన్య ప్రజలను గందరగోళానికి గురి చేయడం మరో ఎత్తు. ఎవరి మతాన్ని వారు ఇష్టపూర్వకగా అనుసరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, ఒక మతంలోని గుర్తులను మరో మతం అరువు తెచ్చుకుని, తమ ఉనికిని కప్పిపుచ్చుకుంటూ మార్పిడిలను ప్రోత్సహించడం అనైతికమే. ఇది కేవలం ఆధ్యాత్మిక అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో సామాజిక అస్థిరతకు, సాంస్కృతిక విధ్వంసానికి దారితీసే ప్రమాదం ఉంది. ఓ రకంగా ఇది హిందూత్వంపై జరుగుతున్న దాడే అనుకోవచ్చు.ప్రజల నమ్మకాలను గౌరవించడం అంటే వారి మూలాలను చెరిపివేయడం కాదు. మతం మారిన వ్యక్తి తన పాత సంప్రదాయాలను వదులుకోలేకపోతే అది మానసిక స్థితిని ప్రతిబింబిస్తుంది, కానీ వ్యవస్థాకృతంగా పాస్టర్లు ఇలాంటి ప్రయోగాలు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందన్న విమర్శలు వస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలోని నాగారంలో ఉన్న జ్యోతి డీ అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను పరిశీలిస్తే.. ఇక్కడ చుట్టూ జనావాసాలు, మధ్యలో ఓ బూత్ బంగ్లాలాంటి భవనం.. చుట్టూ వ్యాకటర్స్.. ఈ భవనంలో ఏం జరుగుతుందో.. ఎవరికీ తెలిసే అవకాశం లేదు. కానీ ఇక్కడ సుమారు 40 మందికి పైగా మద్యానికి బానిసలైన వారికి చికిత్స జరుగుతోంది. చికిత్స అనేకంటే.. అక్రమ నిర్బంధం అని చెప్పాలి. మద్యానికి బానిసైన వ్యక్తిని అమాంతం నిర్బంధించి తీసుకువెళ్లడం ఇల్లీగల్ డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో ఒక పార్టు మాత్రమే. దీని కోసం ఆవారా.. గూండా గ్యాంగ్ లను ఉపయోగిస్తారు. చికిత్సలు అందించాలంటే వైద్య నిపుణులు, సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులను నియమించాలి. ఒకరిద్దర్ని పెట్టుకొని మిగితా వారిని అర్హతలే లేకున్నా నడిపిస్తున్నారు. బాధితుల నుంచి ఒక్కో సెషన్ రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు.మద్యానికి బానిసైన వినాయక్ నగర్ కు చెందిన కృష్ణ (52)ను రెండు నెలల జ్యోతి డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స కోసం చేర్పిస్తే.. అందులో వంట మనిషి కయ్యూం ఆదివారం కృష్ణ పై విచక్షణారహితంగా దాడి చేసి చంపేయడం కలకలం రేపింది. తాగుడు మాన్పించే ఈ కేంద్రంలో వంట మనిషి కయ్యూం మద్యం తాగి వచ్చి ఆ మత్తులో చికిత్స పొందుతున్న బాధితులను కొడుతుంటారని వారు వాపోతున్నారు. బాధిత కుటుంబాల నుంచి రూ. లక్షల్లో ఫీజు వసూలు చేసి చిత్రహింసలకు గురి చేయడం.. ఇలాంటి కేంద్రాలు ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నాయో.. వైద్య ఆరోగ్యశాఖ వద్ద సమాచారం లేకపోవడం గమనార్హం.ఆల్కహాల్, మత్తుకు బానిసలైన వారి వల్ల వారికే కాదు.. కుటుంబానికి.. సమాజానికి కూడా నష్టం జరుగుతోంది. అసాంఘిక శక్తులుగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే ఇలాంటి వారిని మత్తు నుంచి బయటకు తీసుకువచ్చేందుకు.. డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో వీరికి ట్రీట్మెంట్ చేస్తారు. అయితే మత్తుకు బానిసైన వారిని ఒక్కసారిగా ఆ అలవాటు నుంచి దూరం చేస్తే.. మానసిక సమస్యలకు దారి తీస్తుంది.

కాళ్లు, చేతులు, వణుకుతుండడం.. ప్రేలాపనలు.. పిచ్చిగా ప్రవర్తించడం వంటివి చేస్తుంటారు. వీరికి తొలుత డీటాక్సిఫికేషన్ చికిత్స అందించాలి. యాంటి క్రేవింగ్ మందులు అందిస్తూ.. కౌన్సిలింగ్, మోటివేషన్ థెరపీ అందించాలి.డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ కేంద్రాల్లో చికిత్స పేరుతో బలవంతంగా మత మార్పిడిలకు పాల్పడుతున్నారని జ్యోతి సెంటర్ లో చికిత్స పొందుతున్న బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఓ మతానికి చెందిన గ్రంథం చదవాలని, ఆ మతానికి చెందిన పాటలు పాడాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. ఒకవేళ డైలీ గ్రంథం, పాటలు పాడని వారి పై అకారణంగా దాడులు చేస్తుంటారని, భోజనం కూడా పెట్టరని వారు పేర్కొంటున్నారుఆధ్యాత్మికత అనేది ఆత్మకు శాంతిని ఇవ్వాలి కానీ, ఇలాంటి వింత పోకడలతో సమాజంలో విభజన తీసుకురాకూడదు. ఇప్పటికైనా మేధావులు, మత పెద్దలు దీనిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. అసలైన భక్తికి, ఆకర్షించే ప్రలోభాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించకపోతే మన సంస్కృతి మసకబారే ప్రమాదం ఉంది.



## తెలంగాణ చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్షే

కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు.సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు.

కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలో చేనేత రంగం

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రి వర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల 'మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.

## ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ భూకంపం

పొరుగు ప్రాంతాలలో ఇటీవల భూకంప కార్యకలాపాలు నమోదవుతున్న సమయంలో సంభవించింది.సోమవారం ఉదయం ఢిల్లీలో స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 2.8గా నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (NCS) ప్రకారం, భూకంప కేంద్రం ఉత్తర ఢిల్లీలో ఉంది. NCS ప్రకారం, భూకంపం నేటి ఉదయం 8:44 గంటలకు నమోదైంది. భూకంప కేంద్రం భూమి ఉపరితలం దగ్గరగా ఉంది. కేవలం 5 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని తెలిపారు.అధికారుల ప్రకారం, భూకంప కేంద్రం ఉత్తర ఢిల్లీలోనే ఉంది. అయితే ప్రకంపనలు చాలా స్వల్పంగా ఉండటం వల్ల ప్రజల్లో ఎలాంటి భయాందోళనలు లేవు. భూకంప తీవ్రత తక్కువగా ఉండటం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. భూకంపం తర్వాత ఢిల్లీNCR లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఢిల్లీ భూకంపాల పరంగా సున్నితమైన ప్రాంతంలో ఉంది. అధిక ప్రమాదం ఉన్న సిస్మిక్ జోన్ 4లో చేర్చారు 2.8 తీవ్రతతో వచ్చిన భూకంపం వల్ల సాధారణంగా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని భూకంప నిపుణులు చెబుతున్నారు.ఆదివారం సాయంత్రం అఫ్ఘనిస్తాన్ లో 4.0 తీవ్రతతో భూకంపం నమోదైంది. NCS ప్రకారం, ఈ భూకంపం జనవరి 18న రాత్రి 8:30 గంటలకు (IST) 10 కిలోమీటర్ల లోతులో వచ్చింది. దీనికి ముందు, జనవరి 18న ఉదయం అఫ్ఘనిస్తాన్ లో 4.1 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది, ఇది ఉదయం 7:05:58 గంటలకు (IST) 10 కిలోమీటర్ల లోతులో నమోదైంది. దీనితో పాటు, జనవరి 15న అఫ్ఘనిస్తాన్ లో 4.2 తీవ్రతతో భూకంపం వచ్చింది, దీని లోతు 96 కిలోమీటర్లుగా గుర్తించారు.

# కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ వర్ధంతి

- కామ్రేడ్ శేఖరన్న పోరాట స్ఫూర్తితో నూతన జాతీయ విధానం కి వ్యతిరేకంగా పోరాడుదాం

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ పట్టణంలో మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 24వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్తూపం వద్ద ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అన్న స్మారక స్తూపం వద్ద వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అని విద్యార్థుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని అలుపెరుగని పోరాటం నిర్వహించిన వీరుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అన్నారు. దేవరకొండ ప్రాంతంలో విద్యార్థుల తలలో నాలుక లాగా నిరంతరం సమస్య ఎక్కడ ఉంటే బొడ్డుపల్లి శేఖర్ అక్కడ ఉండి పరిష్కారం అయ్యే వరకు రాజీలేని పోరాటం నిర్వహించాడని వారు కొనియాడారు. డిగ్రీ కళాశాలలో, ఇంటర్ కళాశాలలో అదనపు తరగతి గదుల కోసం, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కోసం ,ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు సరైన భవనాలు లేక అరకొర వసతుల తోటి ఇబ్బందులు పడతా ఉంటే సొంత భవనాలు నిర్మించాలని,పురుగుల అన్నం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థుల కడుపునిండా నాణ్యమైన భోజనం పెట్టాలని,మెస్ ఛార్జీలు,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, రైతులు,కార్మికులు సమస్యలను పరిష్కరించాలని అనేక సమస్యల మీద పోరాట నిర్వహించిన చరిత్ర కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ది అని,ఓర్వలేని మతోన్మాద గుండాలు హత్యను చేయడం ద్వారా ఉద్యమాలను ఆపాలని చూశారని కానీ శేఖర్ మరణం తర్వాత ప్రతి విద్యార్థుల గుండెల్లో నిలిచిపోయాడని, ఒక వీరుని బలిదానం వేల గొంతుల విప్లవ నినాదంగా మారుతుందని శేఖర్ మరణం ఎప్పటికీ వృధా కాదని ఆయన ఆశయ సాధన కోసం ఏఐఎస్ఎఫ్ సంఘం పునరంకితమై మరిన్ని పోరాటాలు,మరింత ఉత్తేజంగా విద్యార్థుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, జిల్లా నాయకులు బాసవాడ శైలజ, ఎర్ర వినయ్, దేవరకొండ,నేరేడుగొమ్ము, పి.ఏ పల్లి మండల సమితి నాయకులు, వివిధ కళాశాలల అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము భాను,ఏ సంతోష్,ఎలిమినేటి పుష్పలత,వి మణికంఠ,డి శివ,కే రామ్,ఎన్ వంశీ, చరణ్ తేజ్,కే బన్నీ,పి శ్రీకాంత్,సిద్దు, చరణ్, యస్వంత్,కే ధనలక్ష్మి,టీ పప్పీ,మల్లేష్, పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీఠ

- ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటా వెలుగులు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మున్సిపాలిటీలో వడ్డీ లేని రుణాల పంపిణీ..
- సంఘాల మహిళలకు చీరలు అందజేత
- మున్సిపాలిటీ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో పంపిణీ

**జయభేరి, షాద్ నగర్, జనవరి 19 :**

ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటా వెలుగులు నిండాలి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను, చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామీణ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి గత ఏడాది గౌరవించుకుందని, ఈ ఏడాది అర్బన్ పరిధిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ద్వారా మున్సిపల్ కమిషనర్ సునీత, ఆర్పిల ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల చెల్లింపులు ఒకేసారి చేపడుతున్నామని వెల్లడించారు.రూ.కోటి 25 లక్షల 50 వేల రూపాయలు అందజేయడంతో పాటు, 8,000 మంది మహిళలకు చీరలు ఇచ్చి గౌరవిస్తున్నట్లు వెల్లడించారు. మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నారని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలందరికీ ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అద్దె దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకమైంది

- షాద్‌నగర్ డీసీపీ శిరీష
- జయభేరి ప్రింట్ మీడియా యువ జర్నలిస్ట్ బన్నె శ్రీకృష్ణ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**జయభేరి, షాద్ నగర్, జనవరి 19 :**




సమాజంలో మీడియా పాత్ర కీలకమైనది అని షాద్ నగర్ డిసిపి శిరీష అన్నారు.జయభేరి యువ జర్నలిస్టు బన్నె శ్రీకృష్ణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీసీపీ సిరీష,ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ శిరీష మాట్లాడుతూ... సమాజంలో మీడియా పాత్ర చాలా కీలకమైనదని ప్రజలకు సంబంధించిన అన్ని సమాచారాలు మెదటగా మీడియా వారికి తెలుస్తాయని అన్నారు. నలుమూలల ఏ సమాచారమైన నిజాన్ని నిర్భయంగా రాస్తారని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో నలుమూలలో ఎక్కడ ఏం జరిగినా పోలీసు నిఘా చాలా పటిష్టంగా ఉందని ఆమె అన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఇక్కడ ఎటువంటి ఆటంకాలు కలిగిన వందకు డయల్ చేస్తే చాలు తక్షణమే మీ ముందు మిమ్మల్ని రక్షించే రక్షకబటులు ప్రత్యక్షమవుతారని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల పోలీసుల ఆధ్వర్యంలో జరుగుతున్న అవగాహన కార్యక్రమాలను మీడియా మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లాలి రోడ్డు ప్రమాదాల పట్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని వారి కుటుంబాలు రోడ్డున పడి చిన్నా భిన్నం అవుతున్నాయని డిసిపి శిరీష అన్నారు. ప్రయాణికులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జనవరి 31వ తేదీ వరకు జరుగుతున్న రోడ్డు భద్రత కార్యక్రమాలో ప్రయాణికులు, ప్రజలు పాల్గొని పోలీసులు వివరించే సూచనలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



## పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 19 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ మరణించడంతో ఆయన కుటుంబానికి పూర్వ విద్యార్థులు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగం సత్తయ్య ,వీర అశోక్ ఆకుల శ్రీనివాస్, నారా లక్ష్మీనారాయణ, వీర రామచంద్రం ,పలుగుల రామచంద్రం, పలుగుల శ్రీనివాస్, పలుగుల గోపాల్, పెండెం శ్రీనివాస్, పూసల మల్లేశం, అర్చన పెళ్లి సుజాత, ఎం ప్రమీల, పలుగుల నాగేష్, దాస్య నాయక్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, పెండెం బాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 19 :**

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల అండర్ 14 విభాగంలో ఖో ఖో పోటీల సెలక్షన్లు నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు బిందు, ఈశ్వర్, శివకుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట మినీ స్టేడియంలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం వినోదారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. రాబోవు రోజుల్లో మంచి ప్రతిభ సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

# చంద్రబాబు కోసం తిరుపతికి పాదయాత్ర

- ఇది రాజకీయ యాత్ర కాదు.. మొక్కు తీర్చుకుంటున్న
- సినీ నటుడు బండ్ల గణేష్
- హాజరైన సినీ నటుడు శివాజీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు

**జయభేరి, షాద్ నగర్, జనవరి 19 :**



తాను చేస్తున్నది రాజకీయ యాత్ర ఏమాత్రం కాదని సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ స్పష్టతనిచ్చారు. సోమవారం షాద్‌నగర్ లోసంకల్ప యాత్ర పేరిట పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తన సొంత పరమేశ్వర థియేటర్ నుంచి పాదయాత్రను ప్రారంభించాడు. సంకల్ప యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ... తాను మొక్కుకున్న తీరుగా తన గడప నుంచి ఆయన గడపకు పాదయాత్ర చేస్తున్నానని ఆయన వెల్లడించారు. ఒకరోజు తెల్లవారు జామున లేవగానే చంద్రబాబు నాయుడు అరెస్ట్ అన్న వార్త విని చలించిపోయానని, ఆయనను ఎప్పుడూ విడుదల చేస్తారని ఎదురు చూశానని ఆయన అన్నారు. 42 రోజులు గడుస్తున్న చంద్రబాబు నాయుడు బయటికి రాకపోవడం చూసి తాను చాలా భయపడ్డానని, ఆయన క్షేమంగా వస్తారా లేదా అని అనుమానించానని అన్నారు. ఈ క్రమంలోనే ఆయన అరెస్టును దారుణంగా పరిగణించి ఉద్యమం మొదలు పెట్టానని, రోజు ఢిల్లీకి వెళ్లి కూర్చునేవాడినని గుర్తు చేశారు. తన మిత్రుడు నటుడు శివాజీతో కూడా ఎప్పుడూ ఇదే అంశంపై చర్చించేవాడినని వెల్లడించారు. మనలాంటి వాళ్ళ ఎందరికో బతుకిచ్చిన చంద్రబాబును విడుదల చేసేదాకా పోరాటం ఆపకూడదని ఒక జట్టును తయారుచేసి పోరాటాన్ని మొదలుపెట్టామని అన్నారు.

చంద్రబాబు బయటికి వచ్చేటప్పుడు ఎలా వస్తాడోనని భయపడ్డామని, కానీ జూలు విడిచిన సింహంలా, తెలుగువారి గర్వంలా, తెలుగువారి తేజంలా ఆయన బయటికి రావడం చూసి చాలా సంతోషపడ్డామని ఆయన అన్నారు. తాను సినీ నటుడిని కావాలన్న సంకల్పంతో వెళ్లినప్పుడు మొదటిసారిగా చిరంజీవిని చూశానని ప్రస్తుతం ఆయన సినిమా ఆడుతున్న సమయంలోనే ఈ యాత్ర చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తన యాత్రకు సహకరిస్తూ తన వెన్నంటే నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు సినీ నటుడు శివాజీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర మాఫిషియల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



బండ్ల గణేష్ మహా పాదయాత్రలో..

## నామినేషన్ కేంద్రాలను పరిశీలన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మునిసిపల్ కార్యాలయం నందు 2వ మునిసిపల్ ఎన్నికలకు సంబందించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ రమణా రెడ్డి నామినేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీరి వెంట అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మరియు మునిసిపల్ కమీషనర్ వై.సుదర్శన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, రెవిన్యూ ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ మేనేజర్ అర్చన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన నాయకులు



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 19 :**

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నాయకులు సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న సమక్షంలో టిఆర్పి పార్టీలో చేరారు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ గోనె కృష్ణ, గోధుమకుంట మురళి, సింగం సురేందర్, తూటి సంజీవ, శ్యామల వెంకటేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూరగాని హరి శంకర్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరిశెట్టి నరసింహులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, అడ్వకేట్ గంధం నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

# యువతిని ప్రేమ పేరుతో మోసం.. ఎస్సైకి 10 సంవత్సరాల జైలు శిక్ష

**జయభేరి, గుంటూరు, జనవరి 19 :**


ఓ యువతిని ప్రేమ పేరుతో మోసం చేశాడు ఓ ఎస్సై. దీంతో ఆ ఎస్సైకి గుంటూరు జిల్లా న్యాయస్థానం శిక్ష విధించింది. రవితేజ అనే ఎస్సై నగరం పాలెం ఎస్సైగా ఉన్న సమయంలో ఓ యువతిని ప్రేమ పేరుతో మోసం చేశాడు. దీంతో యువతి న్యాయం కోసం కోర్టును ఆశ్రయించింది. ఈ కేసుపై విచారణ జరిపిన జిల్లా 4వ అదనపు కోర్టు న్యాయమూర్తి రవితేజకు 10 సంవత్సరాల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. రవితేజ ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 19 :**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద లో వోల్టేజ్ సమస్య ఉందని గ్రామ సర్పంచ్ బొత్త రాములు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే మండల విద్యుత్ ఏఈకి తెలపడంతో ఆయన వెంటనే ఆయన విద్యుత్ లోగోల్టేజ్ సమస్య పరిష్కారానికి ట్రాన్సఫరాన్ని బిగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, సర్పంచ్ బొత్త రాములు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు లైన్మెన్ కిట్టు యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల వెంకటేశం, సాగర్ల బాలరాజు, సాప బిక్షపతి, బొత్త ముత్తయ్య, ఆవుల రాజు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి పథకంతో వేలాది కుటుంబాలకు లబ్ధి

- చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 19:**

కల్యాణలక్ష్మి పథకం వల్ల వేలాది పేద కుటుంబాలు ఎంతో లబ్ధి పొందుతున్నాయని.. పేదింటి ఆడ పిల్లల తల్లి తండ్రులకు ఈ పథకంతో ఆర్థిక వెసలు బాటు కలుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో యాదగిరిగుట్ట మండలంలోని పలువురు లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. నిరు పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన ప్రతి అర్హత గల మహిళలకు తెలంగాణ ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజాసంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వంలో పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలిచి దాదాపు అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మల్లాపురం,జంగపల్లి,చోల్లేరు గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ,పారునంది కృష్ణ,చిన్నం మమతా, కాంగ్రెస్ నేతలు ఎరుకల హేమేందర్‌గౌడ్‌తో పాటు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ లింగ స్వామికి సిపిఎం నేతలు వినతిపత్రం అందజేత



**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 19:**

యాదగిరిగుట్ట పట్టణంలోని మార్కెట్,అంగడి ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వీధి లైట్లు అమర్చలని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగ స్వామికి సీపీఎం నేతలు వినతిపత్రం అందజేశారు. సోమవారం వినతిపత్రం అందజేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం యాదగిరిగుట్టకు ఎంతో మంది వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని,ప్రతీ బుధవారం సంత జరిగే సమయంలో దొంగతనాలకు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా రాత్రి సమయంలో పలువురు మద్యం సేవించి గొడవలకు దిగుతున్నందున వెంటనే వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,నల్ల జానయ్య, చుక్కల కృష్ణ, బండ తిరుమలేష్,బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 19 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు సోమవారం ఆయన దిశదినకర్మ సరిపడ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనతో కలిసిమెలిసి తిరిగిన చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్‌గౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోట సురేష్ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, పెండెం శ్రీనివాస్, డ్వకేట్ ఐలయ్య, పెండెం పాండు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో గత నెలలో రోడ్డు ప్రమాదం

- అలియాబాద్ కు చెందిన రాజేష్ గౌడ్ మృతి
- మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎంపీ ఈటెల రాజేందర్



**జయభేరి, శామీర్ పేట్, జయభేరి 19 :**

శబరిమలలో గత సంవత్సరం డిసెంబరు 29న జరిగిన రోడ్డు ప్రమాదంలో మేడ్చల్ జిల్లా అలియాబాద్ కు చెందిన ఓ వ్యక్తి మృతి చెందారు. దీంతో తన స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అలియాబాద్ కు చెందిన సిరిశెట్టి రాజేష్‌గౌడ్ గత 5 సంవత్సరాల నుంచి శబరిమల అయ్యప్ప దర్శనానికి వచ్చే వారికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అయితే గత నెల 29 న జరిగిన రోడ్డు ప్రమాదంలో అతను మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వారి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజేష్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం విచారకరమని, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ వంగరి ఉదయ్ కుమార్, అలియా బాద్ మున్సిపల్ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు వరప్రసాద్, సముద్రాల కృష్ణ గౌడ్, మాణిక్ రెడ్డి, నాగరాజు చారి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన
- ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి తో కలిసి 30 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**జయభేరి, శామీర్ పేట్, జయభేరి 19 :**



ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ చీప్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మరియు అలియాబాద్ మున్సిపాలిటీ లలో పర్యటించిన ఆయన ఎంపీ ఈటెల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి తో కలిసి సుమారు 30 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్, లాల్ గడి మలక్ పేట్, మజీద్ పూర్, యాదారం, మురహరిపల్లి, తుర్కపల్లిలో 15 కోట్లతో నగర అభివృద్ధి నిధులు మరియు 16 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా అలియా బాద్ లోని సంగీత్ ఫంక్షన్ హాలులో అలియాబాద్, మూడుచింతల పల్లి, మున్సిపాలిటీలకు చెందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన రెవెన్యూ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకుందని, ఇందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దశల వారీగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు, పవన్,చంద్రశేఖర్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ నరసింహరాజు, మున్సిపల్ ఏ ఈ సన,డి ఆర్ డి ఒ సాంబశివరావు, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, నాయకులు హరివర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు జాం రవి, చందు పట్ల విష్ణువర్ధన్ రెడ్డి, కంఠం కృష్ణ రెడ్డి, బీజేపీ అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షులుకొర్వి కృష్ణ, బీజేపీ మూడు చింతపల్లి మున్సిపల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అట్టహాసంగా ప్రారంభం అయ్యిన మండల స్థాయి సర్పంచ్ కప్ వాలీబాల్ పోటీలు

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం పెద్దముషిడివాడ పంచాయతీ పరిధిలో మంగళవారం జరగబోవు రాములవారి తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామంలో మండలస్థాయి సర్పంచ్ కప్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని రోడ్ బాయ్స్ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పల్లా నాగమణి హాజరై రాముల వారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి మొత్తం 20 టీమ్ లు పాల్గొన్నాయి అని అందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి గా 10000 రూ,రెండోవ బహుమతి గా రూ 5000,మూడవ బహుమతి గా రూ 3000 అందచేయడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పల్లా అప్పారావు (కబడ్డీ) కలవలపల్లి సత్యనారాయణ, ఎలమర్తి బుజ్జి, కేదర్శెట్టి రాజేష్, పిల్ల చిట్టిబాబు, బంధం వెంకటరమణ, నందవరపు శ్రీనివాస్, పల్లా పైడిరాజు, బర్ల వెంకయ్య నాయుడు, పల్లా పెద్దబ్బాయి, నారపీని శ్రీనివాస్, దాలిపోయిన పైడిరాజు, ఉరుకుటి సింహాచలం, సునీల్ జోషి, గున్నూరు నాగార్జున, పిల్ల బాబి, ఉప్పులూరు శ్రీను, జన్నార్పు ప్రవీణ్, మారేడుపూడి సందీప్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## పదో వార్డులో మళ్ళీ పోటీకి దిగిన ఆవుల మమత సాయి



**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి19 :**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని పదవ వార్డులో మళ్లీ పోటీకి దిగుతున్నట్లు పదవ వార్డు మాజీ కౌన్సిలర్ ఆవుల మమత సాయి తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో తమను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించారని... ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తిరిగి బరిలోకి నిలబడడానికి పదో వార్డు ప్రజల ముందుకు వస్తున్నామని.. తమను గెలిపించాలని మరింత సేవ చేసే భాగ్యం కలిగించాలని ఆవుల మమత సాయి పదో వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## క్షుద్రపూజల కలకలం

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారంవారిగూడెంలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. అల్లాడి పద్మ అనే మహిళ ఇంటి వరండాలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, జంతు పుర్రెతో పూజలు చేసినట్లు గుర్తించారు. నిన్న అమావాస్య కావడంతో ఎవరో క్షుద్ర పూజలు చేశారని గ్రామస్తులు భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# పాడి పశువులలో వ్యాధులు పట్ల పాడి రైతులకు అవగాహన కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న పరవాడ పశు సంవర్ధక శాఖ అధికారులు

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం వాడచీపురుపల్లి వెస్ట్ మరియు గొర్లెవానిపాలెం గ్రామ పంచాయతీలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి ప్రారంభించి ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలకు అధ్యక్షతన వహించారు. కాలానుగుణంగా పాడి పశువులలో వచ్చే వ్యాధులు మరియు గర్భకోశ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,గర్భ నిర్ధారణ వీర్యం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు .ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలలో సుమారు 267 పాడి పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు,చూడి తనిఖీలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, లేగదూడలకు,గొర్రెలు,మేకలు, కోళ్లకు నట్టలు నివారణ మందులు, పశువులు తగిన వయస్సులో ఎద రావడానికి మందులు,ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరాలలో వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.పోతురెడ్డి సురేష్ కుమార్, లంకెలపాలెం పశువైద్యులు డా.మట్టా అనూష ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ శిబిరంలో పశువైద్యులు డా. సురేష్ కుమార్, డా.అనూష పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఈ శిబిరానికి హాజరైన పాడి రైతులందరికీ పాల దిగుబడి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరవాడ సహాయ సంచాలకులు డా. రామకృష్ణ కీర్తి పశువులలో సకాలం లో ఎద గుర్తించుట, చూలు కట్టు విధానం, ఎక్కువ శాతం ఆడ పెయ్యలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న పశు బీమా పథకం,ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు గ్రామపెద్దలు,నాయకులు పశు సంవర్ధక సహాయకులు పద్మావతి,నూకరత్నం, భాస్కర్,లక్ష్మణ్, శ్రీనివాస్ గోపాలమిత్ర శ్రీను పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల పొట్టకొట్టే చర్యలు మానుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండల కేంద్రమైన పరవాడలో ఉపాధి హామీ కార్మికులతో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేస్తూ గోడ పత్రిక ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు ఈనెల 18 నుండి 21 వరకు గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల చట్టాన్ని మార్పును వ్యతిరేకిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు రుతుదారులకు ఆకలి చావుల నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఈ విధానాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కొత్త చట్టం ఉపాధి హామీ కార్మికుల హక్కును దెబ్బ తీస్తుందని అన్నారు. కార్పొరేట్ల ఒత్తిడితోనే ఈ కొత్త చట్టం తీసుకొచ్చారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికులకు పొట్ట కొట్టే చర్యలకు మోడీ ప్రభుత్వం కుట్ర పండిందని అన్నారు. నూతన చట్టం వలన 40 శాతం రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం 60% నిధులు విడుదల చేయడం వలన రాష్ట్రాలపై భారం పడుతుందన్నారు. ఇప్పటివరకు 90% కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 10% ఖర్చు చేస్తే సరిపోలేదని భవిష్యత్తులో దీనివలన రాష్ట్రాలు పై భారం పడడం వలన పథకం అమలకు మంగళం పాడే ప్రమాదం ఉందన్నారు. మోడీ సత్యనారాయణ 2025 చట్టాన్ని రద్దు చేయాలని రద్దు చేయాలని 2005లో తెచ్చిన చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు. ఈ పథకం అమలు కోసం గ్రామ గ్రామాన ప్రజలను ఇంటింటికి సిపిఎం నాయకులు కార్యకర్తలు కూలీలు రైతులతో పాటు కార్మికులు విద్యార్థులు యువకులను మహిళలు ను మోడీ తెచ్చిన ఈ కొత్త చట్టానికి వ్యతిరేకంగా జరుగు ఉద్యమంలో భాగస్వామ చేస్తామని కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి సత్యనారాయణ, పార్వతి, సన్యాసిరావు, అప్పారావు, రామలక్ష్మి, సన్యాసమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 2016 సం. పూర్వవిద్యార్థుల సమ్మేళనం జెడ్ పిహెచ్ స్ పాల్వాయి

**జయభేరి, దేవరకొండ :**





జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయి 201516 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు,విద్యార్ధునులు అలనాటి చదువునేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానం పలికి వారిని షాలువ, మెమంటో అందజేసి అలనాటి తీపి గుర్తులను గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు యాదగిరి, అంకం చంద్రమౌళి, వెంకట్రాం రెడ్డి ,ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సూర్య, శ్యామ్, పద్మాలత, విష్ణుకాంత, తదితరుల తమ అనుబంధాలను, ఆప్యాయతలను గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేసినారు, ఈ రోజు జీవితంలో స్థిర పడ్డాము అంటే తమరి ప్రేమ, ఆధారణాల ద్వారా విద్యాబోధన చేసి జీవితంలో ఎలా మంచిగా జీవించాలో దారి చూపిన గురువులకు పాదాబి వందనాలు చేసినారు. అనంతరం అట, పాటలతో అల్లరించినారు, పసందైనా భోజనాలు ఏర్పాటుచేసినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శివా, నరేష్, సైదులు, సర్పంచ్, విద్యార్ధునులు మొత్తం 30మంది పాల్గొన్నారు.

# మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ముందుగా మూడు చింతలపల్లిలోని ఉద్దమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

కార్యక్రమాల వివరాలు కేశవపూర్ - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹46 లక్షలు, ఉద్దమర్రి - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ₹91 లక్షలు, అద్రాస్ పల్లి - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹55 లక్షలు, పొన్నాల - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹78 లక్షలు, లింగాపూర్ తండా - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹55 లక్షలు, మూడుచింతలపల్లి - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ₹4 కోట్లు, లక్ష్మాపూర్ - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ₹1.16 కోట్లు, నారాయపూర్ - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹71 లక్షలు, అనంతారం - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లకు ₹20 లక్షలు, కొల్తూరు - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు ₹1.20 కోట్లు, కేశవరం - అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ₹36 లక్షలు, జగన్ గూడా - సీసీ రోడ్లకు ₹35 లక్షలు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఆర్టీఏ మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి, గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి,మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, గోన మహేందర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలోనే కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ

జయభేరి, ఉప్పల్ :



NFC రైల్వే ఓవర్ బ్రిడ్జి (ROB) వెడల్పు పెంపు అవసరం కోసం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని శామీర్ పేట లో వారి నివాసంలో కలిసిన వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఈ వంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడం, కొత్త కాలనీలు విస్తరించడంతో ప్రస్తుతం ఈ వంతెన ట్రాఫిక్‌ను మోయలేకపోతోంది. ఇది హబ్సిగూడా నుండి ఈసీఐఎల్‌కు, బోడుప్పల్ నుండి ఈసీఐఎల్‌కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోజూ వేలాది మంది ప్రయాణికులు దీనిపై ఆధారపడుతున్నారు. వంతెన వెడల్పు తక్కువగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరం. ఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక (SRDP) కింద నిధులు ఇప్పటికే విడుదలైనట్లు నా దృష్టికి వచ్చింది. అందువల్ల, దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి NFC రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇవ్వగలరని మనవి. దీనివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు తగ్గుతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, దూళిమెట్ల దయాకర్ రెడ్డి, కోదండమ్ ధర్మారెడ్డి, MD ఉస్మాన్, రాజేష్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంటి చెరువులోనీ గుర్రపు డెక్కని తొలగించండి

- దోమల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించండి జోనల్ కమిషనర్: కార్పొరేటర్ బన్నాల

జయభేరి, ఉప్పల్ :



చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తాని కలిసి హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ చెరువులో గుర్రపు డెక్కతో నిండిపోయిందని దానివల్ల విపరీతమైన దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే గుర్రపు డెక్కను తొలగించే అన్ని చర్యలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో మాట్లాడుతూ.. గతంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్రపు డెక్కను తొలగించుటకు అన్నీ చర్యలు చేపట్టే వారుఅని, కానీ సెప్టెంబర్ మాసం నుండి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ కనుమరుగ అయిందని, చెరువుల వైపు ఎంటమాలజీ డిపార్ట్మెంట్ కనీసం రావట్లేదని గతంలో యాంటీ లార్వా ప్రోగ్రాంను ఏర్పాటు చేసేవారని గుర్రపు డెక్కని ప్రతి మూడు నెలలకు ఒకసారి తొలగించేవారని ఇవన్నీ గత ఆరు నెలల నుండి జరగడంలేదని, విపరీతమైన దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారని సాయంత్రం 5 దాటితే ప్రజలు వీధుల్లో నిలబడే పరిస్థితి లేదని, వెంటనే గుర్రపు డెక్క తొలగించుటకు అన్నీ చర్యలు చేపట్టి ప్రజలకు దోమల నుండి ఉపశమనం కల్పించాలని కోరారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. వీలైనంత త్వరలో గుర్రపు డెక్కన్ తొలగించి అన్ని చర్యలు చేపడతానని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండలరెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, శ్యాం, బాలు, సకినాల చందు మొదలగువారు పాల్గొన్నారు.

# రాజ్యసభలో 33 ఏళ్లుగా పెండింగులో ఉన్న బిల్

జయభేరి, న్యూ ఢిల్లీ జనవరి 19:

రాజ్యసభలో ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. ఇందులో ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది. ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది. ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు. ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీని లేదా ఎమ్మెల్యేని అనర్హులుగా ప్రకటించాలని ఆ బిల్లులో ప్రతిపాదించారు.1997 నాటి ఢిల్లీ అద్దెల (సవరణ) బిల్లు కూడా సుదీర్ఘకాలంగా పెండింగులోనే ఉంది. ఈ బిల్లుపై పలు భాగస్వామ్య పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో ముందుకు కదల్లేదు. నాణ్యమైన విత్తనాల అమ్మకం, వీటి ఎగుమతి, దిగుమతులకు సంబంధిన సీడ్స్ బిల్లు 2004 నుంచి పెండింగులోనే ఉంది.

అంతర్రాష్ట్ర వలస కార్మికులకు సంబంధించిన ఓ బిల్లు 2011 నుంచి ఆమోదానికి నోచుకోలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రవేశపెట్టారు.వీటితోపాటు భవన నిర్మాణ కార్మికుల బిల్లు, ఉపాధి కల్పన కార్యాలయాల బిల్లు సహా పలు బిల్లులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి.

లోక్‌సభ రద్దైనప్పుడు పెండింగ్ బిల్లుల గడువు తీరిపోతుంది. వాటిని మళ్లీ ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కానీ రాజ్యసభ శాశ్వత సభ కాబట్టి ఎప్పటికీ రద్దు కాదు. బిల్లులు సజీవంగా ఉంటాయి.




# తెలంగాణ ప్రభుత్వానికి చిన్న వార్తపత్రికలంటే చిన్నచూపెందుకు

- చిన్న వార్త పత్రికలను తెలంగాణ ప్రభుత్వమే ఆదుకోవాలి సుందర్ కల్లూరి
- చిన్న వార్త పత్రికలకు ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు, ప్రభుత్వ ప్రకటనలు(గవర్నమెంట్ అడ్స్) అక్రెడిటేషన్‌లు ఇవ్వాలి.
- పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలి
- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కల్లూరి సుందర్ డిమాండ్

జయభేరి, హైదరాబాద్ :

ప్రింట్ మీడియా సంక్షోభం, డిజిటల్ మీడియా పోటీ, పేపర్ ధరలు పెరగడం వల్ల చిన్న వార్త పత్రికలు కష్టాల్లో ఉన్నాయంటూ వాటిని పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలంటూ తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం(టీ జె ఎస్ ఎస్) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీ జె ఎస్ ఎస్ ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి మాట్లాడుతూ, చిన్న పత్రికలు స్థానిక సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతాయన్నారు. గ్రామీణ సమస్యలు, ప్రజలకు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. స్థానిక వ్యాపారాలకు చవకైన ప్రకటనలు అందించి ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని, పెద్ద మీడియా చూడని గ్రామీణ సమస్యలను ముందుగా బయటపెడతాయని అలాంటి చిన్న వార్తపత్రికలను తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చిన్న వార్త పత్రికలను, ప్రభుత్వ ప్రకటనలు (గవర్నమెంట్ అడ్స్), అక్రెడిటేషన్‌లు, ప్రెస్ క్లబ్ సభ్యత్వాల ద్వారా ఆదుకోవాలని, పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలని సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు.

# పంటను కొనే నాధుడు లేదు

- మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ

జయభేరి, అమరావతి, జనవరి 19 :

రైతు పండించిన పంటను కొనే నాధుడు లేదని వైసిపి మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ తెలిపారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ బకాయిలు పేరుకుపోయాయని, పరిశ్రమల విషయంలో వైఎస్ఆర్ సిపి పై కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తుందని విమర్శించారు. రియల్ ఎస్టేట్ కంపెనీలకు ప్రభుత్వ భూముల్ని ఇస్తామంటే ఊరుకోమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాటలు తప్ప పనిచేయడం లేదని బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు.



# రెడీమిక్స్ లారీ డ్రైవర్స్ కి న్యాయం

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

జయభేరి, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మండల్ లో బరంపేట్ లోని రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గర డ్రైవర్ గా యువరాజ్, హెల్పర్స్ హిమాన్షు, సమీర్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్ హెల్పర్స్ గా మొత్తం ముగ్గురు పని చేయడం జరుగుతుం ది... డ్రైవర్, యువరాజుకు హిమాన్షు, సమీర్, కొన్ని అనివార్య కారణాలవల్ల ముగ్గురికి ప్రతినెల వేతనాలు కరెక్టు ఇవ్వకపోవడం డ్యూటీ మానేయడం జరిగింది... ఓనర్ అశోక్, ముగ్గురికి కలిపి జులై నెల వేతనం మొత్తం డ్రైవర్ యువరాజ్ కి, 22000/హెల్పర్ హిమాన్షు, 12000/ సమీర్ 12000/ మొత్తం ముగ్గురుకి కలిపి నలపై ఆరు వేల,46000/ రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ హెల్పర్స్ ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి, యువరాజ్, హిమాన్షు, సమీర్, జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గరికి వెళ్లి ఈ ముగ్గురు కార్మికులకు రావలసిన జులై నెల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ యువరాజ్,22000/ హిమాన్షు 12000/ సమీర్ 12000/ ముగ్గురు కలిపి మొత్తం 46000/వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ యువరాజ్, హిమాన్షు, సమీర్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

- ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్




జయభేరి, మేడ్చల్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారీగా 900, మేడ్చల్ నియోజకవర్గం లో 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ జిహెచ్ఎంసీ పరిధిలోని అత్వెల్లి GNR ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తదితర నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు ఈ కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు ఏర్పడతాయని, ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.

# అమ్మవారి కృప అందరిపై ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్



జయభేరి, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర) శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం కమిటీ వారు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్ది బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

